మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 178
పేజీలు : 4

శుక్రవారం 23 జనవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## టీ మీడియా క్యాలెండర్ని ఆవిష్కరించిన డిఐఎం బాల్ రెడ్డి

**టీ మీడియా, జనవరి22, మేడ్చల్:**



సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మేడ్చల్ దుండిగల్ పోలీస్ స్టేషన్ లో గురువారం టీ మీడియా నూతన 2026 క్యాలెండర్ని దుండిగల్ పోలీస్ స్టేషన్ డిఐ ఎం. బాల్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డిఐ ఎం. బాల్ రెడ్డి మాట్లాడుతూ టీ మీడియా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజలకు ఎప్పటికప్పుడు వార్తలను అందిస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు చేరవేయడంలో అగ్రభాగాన ఉండాలని మరింత ఆదరణ పొందాలని డిఐ ఎం. బాల్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, కానిస్టేబుల్ రజినీకాంత్ టీ మీడియా రిపోర్టర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీలో..
# ఏఐ డేటా సెంటర్



- రూ.5వేల కోట్లతో పెట్టుబడి
- వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీతో సీఎం భేటీ

**టీ మీడియా ,జనవరి 22 , హైదరాబాద్ బ్యూరో** :స్విట్జర్లాండ్‌లోని దావోస్?లో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇవాళ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెరెమీ జర్గెన్స్‌తో భేటీ అయ్యారు. ఏటా హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫాలో అప్ సదస్సు నిర్వహించాలని కోరారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనపై స్పందించిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం వివిధ దేశాల నుంచి ప్రతిపాదనలు వస్తున్నాయని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జర్గెన్స్ తెలిపారు. చైనాలో ప్రతి ఏడాది సమ్మర్ దావోస్ జరుగుతోందని, సౌదీ అరేబియా కూడా ఆసక్తి ప్రదర్శిస్తోందని చెప్పారు.

### హైదరాబాద్‌లో మానవ వనరులు

సీ4ఐఆర్ నెట్?వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలను రేవంత్ వివరించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావనకు తీసుకొచ్చారు. తెలంగాణ విజన్‌లోని విభిన్న కోణాలు పరస్పర సహకారానికి అవకాశం కల్పించేలా ఉన్నాయని జెరెమీ జర్గెన్స్ ప్రశంసించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో తాము భాగస్వామ్యం పంచుకుంటామన్నారు. తెలంగాణ ఆర్థిక వృద్ధి ప్రయాణంలో కలిసి వస్తామనే సంకేతాలు ఇచ్చారు. హైదరాబాద్?లో ప్రతిభావంతమైన మానవ వనరులున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు.



### వీటికే మా ప్రాధాన్యత

అడ్వాన్స్?డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సీఎం వివరించారు. స్కిల్ డెవలప్?మెంట్, స్పోర్ట్స్?కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్?లో జరిగిన బయోఏషియా 2024లో ప్రారంభించిన సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ పురోగతిపై చర్చించారు.

### ఏఐ డేటా సెంటర్

మరోవైపు దావోస్?లో తెలంగాణకు మరో భారీ పెట్టుబడి లభించింది. కొత్తగా నిర్మించే ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్ నెలకొల్పనున్నట్లు యూపీసీ వోల్ట్ సంస్థ వెల్లడించింది. రూ.5 వేల కోట్ల పెట్టుబడితో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో క్రమంగా రూ.5 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరా కోసం 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే రూ. 3 వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికిపైగా ఉద్యోగ అవకాశాలుంటాయని ప్రభుత్వం వెల్లడించింది.దావోస్?లో సీఎం రేవంత్?రెడ్డితో స్నైడర్ కంపెనీ సీఈవో దీపక్?శర్మ భేటీ అయ్యారు. రూ.623 కోట్ల పెట్టుబడితో స్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థ శంషాబాద్, గాగిల్లాపూర్‌లోని తమ యూనిట్లను విస్తరించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. కేవలం బుధవారం రోజే సుమారు రూ.23,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించినట్లు ప్రభుత్వం తెలిపింది. మేడారం, వేములవాడ, భద్రాచలం వంటి ఆలయ ప్రాంతాల్లో హోటళ్లు శ్రీశైలం రహదారి వెంబడి అంతర్జాతీయ రిసార్ట్స్ ఏర్పాటు కోసం టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. డీఐ పైపుల తయారీలో గుర్తింపు పొందిన రష్మి గ్రూప్ రాష్ట్రంలో సుమారు రూ.12,500 కోట్ల పెట్టుబడితో యూనిట్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది.ప్రపంచ ఆర్థిక సదస్సులో పెట్టుబడులను ఆకర్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఏపీ ఐటీ మంత్రి లోకేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సీఎం రేవంత్ లోకేశ్‌కు జ్ఞాపికను అందజేశారు. పెట్టుబడుల విషయంపై చర్చించుకున్నారు.

## తెలంగాణకు..
# నిర్దిష్ట విధానాలు లేవు

### ట్రైబ్యునల్ ఎదుట ఏపీ వాదనలు



**టీ మీడియా ,జనవరి 22 , అమరావతి :**

నీటి కేటాయింపులకు సంబంధించి తెలంగాణ అవలంబిస్తున్న విధానాలు, వాదనలను ఆంధ్రప్రదేశ్? బ్రిజేష్?కుమార్? ట్రైబ్యునల్? ఎదుట తీవ్రంగా తప్పుపట్టింది. ట్రైబ్యునల్ వద్ద నీరు తీసుకోమంటూనే సుప్రీంకోర్టులో పిటిషన్లు వేస్తూ అడ్డుకుంటున్నారని ఎండగట్టింది. తెలంగాణకు నిర్దిష్ట విధానాలు లేవంటూ ఆక్షేపించింది. గోదావరి నుంచి 240 టీఎంసీలను తెలంగాణ మళ్లిస్తోందని వాదనలు వినిపించింది. కృష్ణా నుంచి ఏపీ నీటి మళ్లింపు తప్పదని ఇందుకు చట్టబద్ధ రక్షణలున్నాయని పేర్కొంది.దిల్లీలో బ్రిజేష్?కుమార్? ట్రైబ్యునల్? ఎదుట తెలంగాణ విధానాలను ఏపీ ఎండగట్టింది. సీనియర్ న్యాయవాది జయదీప్? గుప్తా ఏపీ తరఫున వాదనలు వినిపించారు. గోదావరిలో మిగులు జలాలు ఉన్నాయని, ఇతర బేసిన్లకు ఏపీ మళ్లించుకోవచ్చని ట్రైబ్యునల్?లో తెలంగాణ వాదిస్తోందని మరోవైపు పోలవరం నుంచి నల్లమలసాగర్? ప్రాజెక్టును అడ్డుకుంటోందని వాదించారు. డీపీఆర్?ను తయారుచేయకుండా నిలువరించాలంటూ సుప్రీంకోర్టులో కేసు వేసిందని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వానికి నిర్దిష్ట విధానాలు లేవన్నారు.నీటి మళ్లింపును నిలిపివేయడం సాధ్యం కాదు: ఉమ్మడి ఏపీకి కృష్ణా ట్రైబ్యునల్? కేటాయించిన 811 టీఎంసీలకు సంబంధించి ఇప్పటికే అన్ని ప్రాజెక్టులూ ఉన్నాయన్నారు. తెలంగాణ వాదిస్తున్నట్లుగా కృష్ణా నది నుంచి ఇతర బేసిన్లకు నీటి మళ్లింపును నిలిపివేయడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ మళ్లింపునకు రెండు ట్రైబ్యునళ్లు, రాష్ట్ర విభజన చట్టం రక్షణలు ఉన్నాయని స్పష్టం చేశారు. బయటి పరీవాహానికి మళ్లించే నీటికి అంతర్గత పరీవాహక కేటాయింపులతో సమంగా రక్షణ కల్పించాలన్నారు. తెలంగాణ వాదనల్లో నిజాలు లేవంటూ ఒక్కో అంశాన్నీ ప్రస్తావిస్తూ జస్టిస్? బ్రిజేష్?కుమార్, సభ్యులు జస్టిస్ రామ్మోహన్?రెడ్డి, జస్టిస్ తాళపత్రల ఎదుట వాదనలు కొనసాగించారు. జయదీప్? గుప్తాకు సీనియర్ న్యాయవాది ఉమాపతి, న్యాయవాదులు ఎస్?. సంజయ్?, జె. శరత్?చంద్ర సహకరించారు.పెన్నా పరీవాహకంలో మరే పరీవాహకంలో లేనంతగా నీటి లభ్యత తక్కువగా ఉందని, కరవు తీవ్రంగా ఉందని జయదీప్? గుప్తా వివరించారు. ఆ కరవు ప్రాంతాలకు నీటిని మళ్లిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. కృష్ణా నుంచి నీటిని మళ్లించవద్దని, గోదావరి నుంచి తీసుకోవాలని, ట్రైబ్యునల్?లో తెలంగాణ వాదిస్తోందని పెన్నాకు గోదావరి ప్రత్యామ్నాయ ఆధారమంటోందని గుర్తు చేశారు. అటు ప్రాజెక్టు డీపీఆర్? తయారు చేయడాన్నీ అడ్డుకుంటోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలగజేసుకున్న ట్రైబ్యునల్? ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులను ట్రైబ్యునల్ ఖరారు చేస్తుందని, తెలంగాణ వాదించినట్లుగా ఆయా ప్రాజెక్టుల్లో నీరు ఆదా అవుతోందా అది నిజమేనా అని ప్రశ్నించింది. దీనికి స్పందించిన జయదీప్? ప్రతి ప్రాజెక్టుకూ సంబంధించి తెలంగాణ చేసిన వాదనలు ఏ రకంగా తప్పో స్పష్టంగా వివరిస్తామని బదులిచ్చారు. అందుకు అవసరమైన డాక్యుమెంట్లు సిద్ధం చేస్తున్నామని చెబుతూ వాదనలు కొనసాగించారు.

### మళ్లిస్తున్న నీటిని పరిమితం చేయాలి

పరీవాహకం బయటకు నీటి ప్రవాహాల మళ్లింపును కావేరీ జల వివాద ట్రైబ్యునల్ నిషేధించిదని తెలంగాణ వాదించిందని గుర్తుచేసిన జయదీప్? కావేరీ ట్రైబ్యునల్ అలాంటి నిర్ణయాలు వెలువరించలేదని తేల్చిచెప్పారు. బేసిన్ బయటకు నీటి మళ్లింపులను సుప్రీంకోర్టూ సమర్థించిందని స్పష్టం చేశారు. 1987, 2002, 2012 జాతీయ నీటి విధానాలు ఇతర బేసిన్లకు నీటి బదిలీలను అనుమతిస్తున్నాయని పేర్కొన్నారు. బచావత్ ట్రైబ్యునల్, బ్రిజేష్?కుమార్ ట్రైబ్యునల్? రెండూ నీటి మళ్లింపులను చట్టబద్ధంగా అనుమతించాయని వాటి తీర్పులను తిరగదోడే ఆస్కారం ఎంత మాత్రమూ లేదని స్పష్టం చేశారు. పరీవాహకం బయటకు ఆంధ్రప్రదేశ్? మళ్లిస్తున్న నీటిని పరిమితం చేయాలని బచావత్ ట్రైబ్యునల్?ను కర్ణాటక కోరగా ఆ వాదనను ట్రైబ్యునల్ తిరస్కరించిందని జయదీప్? గుర్తు చేశారు.గోదావరి నుంచి 240 టీఎంసీల నీటిని బయటి పరీవాహకానికి తెలంగాణ మళ్లిస్తోందని జయదీప్ ట్రైబ్యునల్?కు వివరించారు. ఇందుకు కేంద్ర జలసంఘం అనుమతులు ఉన్నాయని పేర్కొన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతలను తెలంగాణ 6 టీఎంసీలకు పెంచిందని తుపాకులగూడెం ఎత్తిపోతల 21 టీఎంసీలను దీనికి జతచేసిందని వివరించారు. తెలంగాణ గోదావరి జలాలను బయటి పరీవాహకాలకు మళ్లిస్తూ ఆంధ్రప్రదేశ్?కు అభ్యంతరం చెప్పడమేంటని ప్రశ్నించారు.

బయటి పరీవాహక ప్రాంతాలకు ఆంధ్రప్రదేశ్ నీటి మళ్లింపు 323 టీఎంసీల నుంచి 310.02 టీఎంసీలకు తగ్గిందని వివరించారు. ఇందులో 140.78 టీఎంసీల నీరు కృష్ణా డెల్టా వ్యవస్థలోనే ఉందని తెలిపారు. ఇది సాంకేతికంగా బయటి పరీవాహకమే తప్ప చారిత్రకంగా ఆ ప్రాంతం కృష్ణా పరీవాహకంలో భాగంగా పరిగణించిందేనని తెలిపారు. కృష్ణా డెల్టా, సాగర్ కుడి కాలువ, కేసీ కాలువ, తుంగభద్ర ఎగువ కాలువ, గుంటూరు ఛానల్ వంటి ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు, తాగునీటి అవసరాలు తీర్చేందుకు ఎంతో కీలకమని వివరించారు. నికరంగా ఏపీ బయటి పరీవాహకానికి మళ్లించేది 157 టీఎంసీలు మాత్రమేనని జయదీప్ బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ దృష్టికి తీసుకొచ్చారు.

# ఇండ్లు కట్టుకోండి...

- బిల్లు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**టీ మీడియా, జనవరి 22, జైనూర్ :**

కొమరం భీం జిల్లా జైనూర్ మండలంలోని జంగాం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటించారు. స్వయం సహాయక మహిళ సంఘాలకు రూ.3.41 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ సంద్భంగా భట్టి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాదు వారం వారం బిల్లు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ లబ్ధి దారులు ఏ ఒక్కరోజు ఆలస్యం చేయకండి. వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదే అని భట్టి తెలిపారు. నీటి పారుదల సమస్యలు అడిగారు. అప్పుడు బ్రిడ్జి అడిగారు. వాటి పనులు పూర్తి చేసే పనిలో ఉన్నామన్నారు. ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహాలక్ష్మి ల్లాగా ఉన్నారు.. మహిళలకు ఇప్పటికే రూ.26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. మహిళల్ని కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. మీరు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తే మేము డబ్బులు కడుతున్నామని తెలిపారు. నాడు వెయ్యి రూపాయలు లేని పరిస్థితిలో ఉన్న మహిళను నేడు బస్సులకు ఓనర్లను చేశాం.. చెప్పినట్టుగానే ధరణి తీసి భూ భారతి తెచ్చామని భట్టి తెలిపారు.కొమరం భీం ప్రాజెక్ట్ కెనాల్ కాలేదు అన్నారు.. వారికి ప్రపోజల్స్ పంపారు.. పనులు త్వరలో ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు. దొడ్డు బియ్యం స్థానం లో సన్న బియ్యం ఇస్తున్నాం.. 96 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చాం. విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట, ప్రజా బాట పట్టారు. మీ సమస్యలు పరిష్కారం చేస్తారు. వారిని కలవండని గ్రామస్తులకు సూచించారు. 108 తరహాలో విద్యుత్ సమస్యల పైన 1912 ను సంప్రదించండి విద్యుత్ సమస్యలను పరిష్కారం చేస్తారని అన్నారు. మీ ప్రాంత సమస్య లను పరిష్కారం కోసం ఓ అంబులెన్స్ వస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్ స్టీల్ ప్లాంట్‌లో భారీ పేలుడు..

### ఏడుగురు సజీవదహనం



**టీ మీడియా, జనవరి 22, బజార్ :**

ఛత్తీస్‌గఢ్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. స్టీల్ ప్లాంట్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు సజీవ దహనం అయ్యారు. అనేక మందికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బలోడా జిల్లాలో కులాహిలోని రియల్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్‌లో ఈ పేలుడు సంభవించింది. గురువారం ఉదయం శక్తివంతమైన పేలుడు సంభవించింది. సంఘటనాస్థలిలో ఏడుగురు కార్మికులు సజీవదహనం కాగా.. పలువురికి తీవ్ర గాయాలైనట్లుగా అధికారలు తెలిపారు. కార్మికులు కొలిమి దగ్గర శుభ్రపరిచే పనుల్లో ఉండగా ఈ ఘటన జరిగినట్లుగా చెప్పారు. పేలుడుపై ప్లాంట్ యాజమాన్యం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. గాయపడిన కార్మికుల పరిస్థితి గురించి వివరాలు వెల్లడించలేదు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్లాంట్‌లోని భద్రతా ప్రొటోకాల్‌లను.. ఫర్నేస్ పేలుడుకు దారితీసిన పరిస్థితులను అధికారులు పరిశీలిస్తున్నారు.



# ఆర్మీ వాహనం లోయలో పడి

### 10 మంది సైనికులు మృతి

**టీ మీడియా ,జనవరి 22 , దోడా :**

జమ్మూకశ్మీర్ దోడా జిల్లాలో ఓ ఆర్మీ వాహనం లోయలో పడి 10మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు గాయపడ్డారు. భదర్వ-చంబా అంతరాష్ట్ర రహదారిలోని ఖన్నీ టాప్ వద్ద ఈ ప్రమాదం జరిగింది.

4లో..



4లో..

## రైతుల తర్వాత
# ఇప్పుడు కార్మికులా

### ఎంజైరేగా రద్దుపై రాహుల్ గాంధీ ఫైర్

**టీ మీడియా ,జనవరి 22 , ఢిల్లీ బ్యూరో :**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పేదల పొట్టకొట్టేలా వ్యవహరిస్తోందని, గతంలో రైతులపై ప్రయోగించిన అస్త్రాలనే ఇప్పుడు నిరుపేద కార్మికులపై ప్రయోగిస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# నైనీ కోల్ బ్లాక్ వివాదం

రంగంలోకి కేంద్ర బృందం



4లో..

# శాహేదల్లా ఖాద్రి దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

- 25వ తేదీన ముగింపు

**టీ మీడియా, జనవరి22, మెదక్**




మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని మెదక్ జిల్లా మైనారిటీ కాంగ్రెస్ చైర్మన్ మరియు మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మజార్ మాట్లాడుతూ.మానవత్వానికి దైవత్వానికి అను సందానమే "భక్తి" అనే నానుడిని చాటుతూ...చిన్న, పెద్ద ,తారతమ్యం లేకుండా అన్ని మతాల వారిని ఒక్క చోటకు చేర్చి...భగవంతుని దృష్టిలో మానవులు అందరూ సమానులు అని చాటి చెప్పే ఫీర్ షాహ్ మహమ్మద్ మారుఫ్ హజ్రత్ శాహెదల్లా ఖాద్రీ (ర.అలై) 197 సంవత్సరం ఉర్సు ఉత్సవాలు (శాబాన్3,4,5,) ఈ నెల ,23, 24,25 వ తేదీన టేక్మాల్ దర్గా ఆశ్రమంలో జరగనున్నాయి. ప్రతి సంవత్సరం ఉర్సు ఉత్సవాలు జరపటం అనవాయితిగా వస్తుంది. అని ఆయన అన్నారు.ప్రతి సంవత్సరం శాబాన్ నెలల్లో శాహెదల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు టేక్మాల్ ఆశ్రమంలో సాంప్రదాయ బద్ధంగా అత్యంత వైభవంగా జరుగుతాయి.శాహెదల్లా ఖాద్రీ (ర.అలై )యొక్క వంశ పరంపర పన్నేండు శకంలో హజ్రత్ బాబా ఫరీద్ మసూవుద్ గంజె శకర్ (ర.అలై)తో కలుస్తుంది. వీరు ఫారోఖీ హజ్రత్ ఫారొఖై ఆజమ్ రజి అల్లా షతరలా "అన్హు"వంశంకు చెందిన వారని చరిత్ర ఉంది. ఫీర్ శాహెదల్లా ఖాద్రీ (ర.అలై) దైవస్వరూపులు అని భక్తుల విశ్వాసం?. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ లో హజ్రత్ మహ్మద్ రజా ఫారోఖీ(అలియాస్)రజామియా గృహంలో 1175.హిజ్రిలో దివ్య జ్యోతిగావెలుగొందారు.విరి తాత గారు హజ్రత్ షేక్ మహ్మద్ హమిద్ అలియాస్ కరీముల్లా త:హజ్రత్ షేక్ ఫత ఉల్లా (ర.అలై )పాక్ పటాన్ నుండి కర్నూల్ కు వలస వచ్చి కర్నూలు ను తమ చిరకాల నివాసంగా ఏర్పాటు చేసుకున్నారు అని చరిత్ర ఆధారంగా తెలుస్తుంది.1200 హిజ్రిలో విరి అధ్యాత్మిక గురువు గారైన హజ్రత్ మగ్దుమ్ మోహిద్దిన్ (సయ్యాదామియా)(ర.అలై)విరికి ఖాద్రి చిష్తి,అందు శిష్యునిగా ఉపదేశం ప్రసాదించారు. హజ్రత్ శాహెదల్లా ఖాద్రి గారు నలభై ఏళ్ల వయస్సులో కర్నూల్ నుండి హైదరాబాద్ వచ్చినట్టు చరిత్ర.1249 హిజ్రిలా టేక్మాల్ లో తమ పవిత్ర ఆత్మ పరమాత్ముని యందులినమైనారు.శాహెదల్లా ఖాద్రి టేక్మాల్ కు నాలుగు సార్లు వచ్చారు అనిచరిత్ర చెబుతోంది.ఒక్క మారు 1243 హిజ్రిలో హజ్రత్ సాహేబ్ హుస్సేన్ గారి కుమారుని మరణా వార్త విని వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియ పర్చడానికి వచ్చారుఅని,1245 హిజ్రి లో మరొ మారు వచ్చి వారం రోజుల పాటు టేక్మాల్ లొ ఉన్నారు.1248 హిజ్రిలో సాహేబ్ హుస్సేన్ గారికి "పుత్రభాగ్యం" కలిగిందని మూడవ మారు టేక్మాల్ కు వచ్చారు. ఆ సమయంలో నే "టేక్మాల్ " స్థిరనివాసం ఏర్పాటు చేసుకొమ్మని ఆయన శిష్యులువేడుకొన్నారు.1249 హిజ్రి శాబాన్ నెల రెండవ తేదీన శనివారం ఉదయం వీరి ప్రియ శిష్యులైన సాహేబ్ హుస్సేన్ గారిని తన చెంతకు చెర్చుకొని అప్పుడు శాహెదల్లా ఖాద్రి గారు అధ్యాత్మిక పుస్తకాలు, అందించిన తర్వాత అందరు భోజనాలు చేశారా?నాయనా? నా సమాధి పూర్తయ్యిందా? అని ప్రశ్నించారు శిష్యులనుండి సమాధానం అందుకున్న కొద్ది సమయంలోనే అనూహ్యమైన శక్తి, తప శక్తి, బాహ్యమైంది. "అల్లాహూ అనే దివ్య శబ్దంతొ" ఆ ప్రాంతం నిర్మానుష్యంగా మారింది. ఆ ప్రాంతం అంతా సుగంధ భరితమై దివ్య క్రాంతమైంది. పలు మహిమల ఫలితంగా శాబాన్ నెల రెండవ తేది1249 హిజ్రి కీర్తి శకం 1834 సంవత్సరం అధ్యాత్మిక బొధనలు, అల్లహూ మహిమలు చూపిన పిదప తమ పంచ ప్రాణాలు వదిలిపెట్టి ఐక్యం అయ్యారు.శరీరం నుండి ప్రాణాలు కోల్పోయిన దివ్య శక్తులు మాత్రం వేరుకావన్న సత్యాన్ని శాహేదల్లా ఖాద్రి నిరూపించారు. అప్పుటి నుండి ప్రతి సంవత్సరం ఫీర్ హజ్రత్ శాహెదల్లా ఖాద్రి గారి ఉర్సు 3వ మరియు 4 వ శాబాను హిజ్రి నాడు ఉత్సవాలు టేక్మాల్ ఆశ్రమంలో జరుగుతాయి.3వ శాబాన్ రోజున సందల్, 4,వ శాబాన్ రోజున దీపారాధన, ఖవ్వాలి, 3వ రోజున కార్యక్రమాల వితరణ కార్యక్రమాలు చేపడుతారు.ఉర్సు ఉత్సవాల కోసం శాహెదల్లా ఖాద్రి దర్గా రంగురంగుల విద్యుత్ దీపాలఆలంకణతో,కన్నులు మిర్ మిట్లు గొలిపే వివిధ విద్యుత్ దీపాలంకరణ కాంతులతో చకచకా ముస్తాబు అవుతోంది. ఈ ఉర్సు ఉత్సవాలను కుల మతాలకతితంగా అందరూ భక్తి శ్రద్దలతో జరుపుకొవడం విశేషం. ఇక్కడ ఉన్న గురువుల సమాధులు ముస్లిలవైన్నప్పటికి, "సూఫీయిజాన్ని" చాటే ఈ దర్గా ఉత్సవాలకు అన్ని మతాలవారు అధిక సంఖ్యలో పాల్గొంటారు. మానవులందరి "దేవుడు ఒక్కడే" అని చాటి చెప్పిన శాహెదల్లా ఖాద్రి సర్వ మత సమ్మతం,మత సామరస్యనికి ప్రతికగా నిలుస్తాయి అనడానికి ఈ ఉత్సవాలు అద్దం పడుతొంది. మనిషి మనిషికి అడ్డ గొడలుగా ఏర్పడిన కుల వ్యవస్థ, మత జాడ్యంలొ మునిగి నైతిక విలువలు అధ్యాత్మిక చింతనకు దగ్గరై...హింసకు దూరమై సర్వమత సామరస్యం, ప్రేమ తత్వం, దైవత్వనికి సుమార్గం నిజమైన మాన వత్వం,తనను తాను తెలుసుకొనే మార్గాన్వేషణ తెలుస్తుంది. దేవుని దృష్టిలో మానవులు అందరూ సమానమే చాటే ఉర్సు ఉత్సవాలు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లుజరుగుతున్నాయి. శాహెదల్లా ఖాద్రి ప్రజల దృష్టిలో ఆరాధ్యదైవంగా నిలిచారు.ఇక్కడ హిందు, ముస్లింలు, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ సమైక్యంగా పార్థనలు చేస్తారు. ఖురాన్,అధ్యాత్మిక కార్యక్రమాల ప్రబోధనలు ప్రవహిస్తాయి. పేదలు,ధనికులు,విభిన్న జాతులవారు,అందరూ అదరించబడుతారు. శాహేదల్లా ఆశ్రమంలో పార్థనలు చేయడం వల్ల కోరిన కొరిక్కలు నెరవెరుతాయని ప్రజలు, భక్తుల ప్రగాఢ విశ్వాసం. తమ తమ మొక్కులు మెక్కిన భక్తులు, కోరికలు నెరవేరిన భక్త జనులు బీదలకు దాన దర్మాలు (నియాజు)చేస్తారు. మానసికంగా గాయ పడ్డా దీన జనులకు ఈ ఆశ్రమంలో అధ్యాత్మిక ప్రబోధనలతో మనశాంతి కలుగుతొంది. ఉర్సు ఉత్సవాలు టేక్మాల్ దర్గా ఫీఠదిపతి హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ నూరుల్లా హుసేన్ ఖాద్రి ఆధ్వర్యంలో జరుగుతాయి. ఉర్సు ఉత్సవాలు ఈ నెల ,23,24,25వతేదీల్లో జరగనున్నట్టు ఆశ్రమ ఫిఠాదిపతి నురూల్లా హుస్సేన్ ఖాద్రితెలిపారు. శాహేదల్లా ఉర్సు ఉత్సవాలు ప్రారంబ సూచకంగా మొదటి రోజున 23వ తేదిన శుక్రవారం నాడు టేక్మాల్ పట్టణంలోని క్రింది వాడ (గల్లీ) నుండి గ్రంథం ఊరేగింపు తిస్తారు.24వ తేదిన హమ్ దావత్, ఖవ్వాలి,నాతే మైఫీల్, ధార్మిక, ప్రవచనాలు, నాత్ ,25వ తేదిన వితరణ కార్యక్రమం ఉంటుందని ఖాద్రి తెలిపారు.శాహేదల్లా ఖాద్రి దర్గా ఉర్సు ఉత్సవాల కోసం కర్ణాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, గుల్బర్గా, బీదర్, డిల్లీ ,ప్రాంతాలతో పాటు, విదేశాలనుంచి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక వసతులు,ఉచిత భోజనం,మంచి నీళ్ల సదుపాయాలు తదితర ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులు ఉర్సు ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయ వంతం చేయాలని అహ్మద్ నూరుల్లా హుస్సేని ఖాద్రి మరియు మెదక్ జిల్లా మైనారిటీ కాంగ్రెస్ చైర్మన్ మరియు మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మజార్ కొరారు.



# బిఆర్ఎస్‌లో చేరిక

**టీ మీడియా, జనవరి 22,మేడ్చల్:**

మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సురభి కుమార్ గౌడ్ తమ అనుచరులతో కలిసి బిఆర?స్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా గుమ్మడిదల మున్సిపల్ ఇంచార్జ్ పట్నం మాణిక్యం, కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, బిఆర?స్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో సురభి కుమార్ గౌడ్ కు పార్టీ కండువా కప్పి బిఆర?స్ లోకి ఆహ్వానించారు.తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందిన బిఆర?స్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో బిఆర?స్ లో చేరినట్లు సురభి కుమార్ గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. బిఆర?స్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, నాయకత్వంపై నమ్మకంతో ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర?స్ పార్టీ నాయకులు కుమార్ గౌడ్ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, గోపాల్, మురళి, వెంకటేష్,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డును ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**టీ మీడియా ,జనవరి 22 , మంగళగిరి :**

ఉపముఖ్యమంత్రి పవన్? కల్యాణ్? పల్నాడు జిల్లా కోటప్పకొండలో పర్యటించారు. హెలికాప్టర్? ద్వారా కోటప్పకొండకు చేరుకున్నారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం నుంచి హెలికాప్టర్?లో వెళ్లిన పవన్?కు అక్కడ అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఘాట్?రోడ్డులో కొండపైకి చేరుకున్నారు. అర్చకులు పవన్?కు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయం లోపలికి వెళ్లిన పవన్? త్రికోటేశ్వర స్వామివారి పూజలో పాల్గన్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు పవన్?కు వేద ఆశీర్వచనం అందజేశారు.అనంతరం రూ. 5 కోట్లతో నిర్మించిన కొత్తపాలెం - కోటప్పకొండ రోడ్డును ఆయన ప్రారంభించారు. పవన్? పర్యటన కోసం అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. బుధవారం సాయంత్రం హెలిప్యాడ్? ల్యాండింగ్? ప్రాంతం నుంచి కోటప్పకొండ దేవస్థానం వరకు పోలీసులు ట్రయల్? రన్? నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులతో కలిసి పర్యవేక్షించారు.



**అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలి**

మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో పార్టీకి చెందిన కొందరు నాయకులతో పవన్? కల్యాణ్? సమావేశమయ్యారు. పార్టీ సంస్థాగత విషయాలపై దిశానిర్దేశం చేశారు. ఈ మధ్యకాలంలో వ్యక్తుల మధ్య జరుగుతున్న ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత కుల విభేదాలను జనసేనకు ఆపాదించడానికి కిరాయి వక్తలు, కిరాయి మాధ్యమాలు కలిసి కుయుక్తులు పన్నుతున్నాయని వీటిపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పార్టీ నాయకులకు సూచించారు.ముఖ్యంగా వివాహేతర సంబంధాల రచ్చను పార్టీపై రుద్దేందుకు కొన్ని శక్తులు అన్వేషిస్తున్నాయని పవన్ పార్టీ నాయకులతో చెప్పారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇలాంటి ప్రచారాలను మనం తీవ్రంగా ఖండించాలన్నారు. రాజ్యాంగబద్ధంగా, ప్రజా సేవే పరమావధిగా జనసేన ప్రయాణం అప్రతిహతంగా కొనసాగుతుందని ఈ ప్రయాణంలో తోడు నీడగా ఉన్న జనసేన శ్రేణులకు నా కృతజ్ఞతలన్నారు.ఇదిలా ఉండగా మరోవైపు టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో అభివృద్ధి పనులకు పవన్ ప్రతిపాదించారు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడుతో చర్చించారు. ఇటీవలే కొండగట్టు అభివృద్ధి పనుల కోసం రూ.35.19 కోట్లు మంజూరు చేయించారు. ఈ నిధులతో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపడతారు.టీటీడీ నిధులతో నిర్మించనున్న భవనాలకు శంకుస్థాపన చేశారు. కూటమి తరఫున ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు వెళ్లిన పవన్ స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అధికారులు, అర్చకులతో మాట్లాడినప్పుడు సుదూర ప్రాంతం నుంచి వచ్చే భక్తులు వసతి లేక పడుతున్న ఇబ్బందులు ఆయన దృష్టికి తెచ్చారు.

# విద్యార్థుల పట్ల లా కాలేజ్

- ప్రిన్సిపాల్ అసభ్య ప్రవర్తన

**టీ మీడియా ,జనవరి 22 , కొల్లాపూర్ :**



ఏపీలోని కర్నూల్ పట్టణంలో గల ప్రసన్న లా కళాశాల ప్రిన్సిపాల్ శివాజీ రావు విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని పలువురు బాధిత విద్యార్థులు గురువారం 'నమస్తే తెలంగాణ'తో వాపోయారు. సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజులను చెల్లించేందుకు వెళ్లిన విద్యార్థులపై ప్రిన్సిపాల్ స్థాయికి దిగజారి అసహ్యంగా ప్రవర్తించినట్లు విద్యార్థులు పేర్కొన్నారు. డొనేషన్ల పేరుతో విద్యార్థులపై ఒత్తిడి తెచ్చి పరీక్ష ఫీజును కట్టించుకోకుండా ఫీజులు కట్టకపోతే చావండని ఉచిత సలహాలు ఇస్తున్నారని విద్యార్థులు వాపోయారు.ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఫీజుల దోపిడీకి అక్రమ వసులకు పాల్పడుతున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని, కళాశాల అక్రమాలపై విచారణ జరపాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన ప్రిన్సిపాల్ శివాజీ రావుపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# తడి , పొడి చెత్త పైన అవగాహన కార్యక్రమం

- కమిషనర్ ఎన్ .వెంకటేశ్వర్ నాయక్

**టీ మీడియా, జనవరి 22,మేడ్చల్:**




దుండిగల్ సర్కిల్ పరిధిలో, స్పెషల్ శానిటేషన్ లో భాగంగా డిప్యూటీ కమిషనర్ ఎన్ .వెంకటేశ్వర్ నాయక్ బహదూర్ పల్లి హైస్కూల్ నందు విద్యార్థిని విద్యార్థుల చేత తడి చెత్త పొడి చెత్త పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు, ప్రతి ఒక్కరూ మీ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్తగా పొడి చెత్తగా వేరుచేసి ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటో అందించాలని వివరించినారు, అదేవిధంగా పిల్లలు చేసే స్వచ్ఛత పైన ప్రతిజ్ఞ చేయించినారు, సర్కిల్ పరిధిలో గార్బేజ్ వనరబుల్ పాయింట్స్ గుర్తించి వాటిని శుభ్రపరచడం జరిగింది, ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించటం తమ బాధ్యతగా గుర్తించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించాలని, బహిరంగ మలమూత్ర విసర్జన చేయకూడదని పబ్లిక్ టాయిలెట్ లను వాడాలని, సూచించినారు, ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిప్యూటీ ఇంజనీర్ అన్వేష్ రెడ్డి, శానిటేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి. సాత్విక్, వార్డ్ జవాన్ లు, బహదూర్ పల్లి, గాగిలాపూర్, బౌరంపేట్ ,మల్లంపేట దొమ్మర పోచంపల్లి, గవర్నమెంట్ స్కూల్ పిల్లలు, పాల్గొన్నారు.

# మామిడి పండించే రైతులకు రాయితీలు

- పాలేరు అధికారి పి అపర్ణ

**టీ మీడియా, జనవరి 22 ,తిరుమలాయపాలెం :**



తిరుమలాయపాలెం మండలంలో మామిడి రైతులకి నాణ్యమైన పండ్ల ఉత్పత్తి లో బాగంగా మామిడి పండ్ల కవర్లకి ఉద్యాన శాఖ ద్వారా రాయితీ ఇవ్వబడుతుందని బాలీవుడ్విజన్ ఉద్యానవన శాఖ అధికారి పి అపర్ణ తెలిపారు రాయితీ వివరాలు ఒక కవరు ఖరీదు 2.50 రూపాయలు అందుకు గాను 50%రాయితీ అనగా 1.25 రూపాయలు రాయితీ ఇవ్వబడుతుంది. ఒక ఎకరానికి 8000 పండ్ల కవర్లు గరిష్టం గా 5 ఎకరాలు కు రాయితీ ఇవ్వబడుతుంది (ఒక రైతుకు 40000 కవర్లకి రాయితీ ఇవ్వబడుతుందని ఇట్టి రాయితీలను మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని దరఖాస్తు కోసం పాలేరు డివిజన్ ఉద్యాన శాఖ అధికారి పి. అపర్ణ 8977714104. ఇట్టి సెల్ నెంబర్ కు ఫోన్ చేసి మామిడి పండ్ల రైతులు వివరాలు తెలుసుకోవాలని ఆమె తెలిపారు.

# ప్రతిభ పరీక్ష 420 మంది హాజరు

**టీ మీడియా , జనవరి 22, మేడ్చల్:**



బిక్కనూరు మండల కేంద్రంలోని ఎస్వీ గార్డెన్స్?లో బుధవారం పదో తరగతి విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభ పరీక్ష ఘనంగా నిర్వహించబడింది. క్రైమ్ ఫ్రీ ఇండియా యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పరీక్షకు మండలంలోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల నుండి సుమారు 420 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో హాజరయ్యారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఛానల్ నిర్వాహకులు, జీడిమెట్ల ఇన్?స్పెక్టర్ గడ్డం మల్లేష్ తెలిపారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులతో పాటు, మండల స్థాయిలో టాప్?లో నిలిచిన వారిని ప్రత్యేకంగా సత్కరిస్తామని వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులను హైదరాబాద్?లోని ఎన్?ఆర్?ఎస్?సీ విజ్ఞాన ప్రదర్శనకు, అలాగే జీడిమెట్ల లోని ఆజాద్ ఇంజనీరింగ్ (బోయింగ్ ఇంజన్ తయారీ సంస్థ) సందర్శనకు తీసుకెళ్లనున్నట్లు వివరించారు. భవిష్యత్తులోనూ వీరి చదువులకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.గత ఏడాది కూడా ప్రతిభ చూపిన ఆరుగురు విద్యార్థులను బెంగళూరుకు విమానంలో తీసుకెళ్లి, అక్కడి విశ్వేశ్వరయ్య విజ్ఞాన కేంద్రం వంటి ప్రాంతాలను చూపించి వారిలో స్ఫూర్తి నింపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంఈఓ హాజరుకాగా, బిక్కనూరు సిఐ సంపత్ కుమార్, మండల యూత్ నాయకులు శ్రీరామ్ వెంకటేష్, సిఐ మల్లేష్ క్లాస్?మేట్స్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# పాలేరు' రాష్ట్రానికే దిక్సూచి కావాలి

- మహిళలకే అగ్రతాంబూలం
- తుంబూరు దయాకర్ రెడ్డి

**టి మీడియా,జనవరి 22,ఖమ్మం :**



పాలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడుగులు వేస్తున్నారని, రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే 'నంబర్ వన్' గా తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగులేటి కృషి చేస్తున్నారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్?చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్?ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఖమ్మం రూరల్ మండలంలోని 105 మంది లబ్ధిదారులకు రూ. 32,63,000 విలువైన చెక్కులను, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 73 మంది లబ్ధిదారులకు రూ. 30,14,000 విలువైన చెక్కులను అందజేశారు.

**అభివృద్ధి బాధ్యత మంత్రి పొంగులేటిది**

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఏదులాపురంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తే, ఆ ప్రాంతాన్ని రాష్ట్రం యావత్తు గర్వించేలా అభివృద్ధి చేసే బాధ్యతను మంత్రి పొంగులేటి స్వయంగా తీసుకుంటారని భరోసా ఇచ్చారు.

**మహిళా సాధికారతకు కాంగ్రెస్ కృషి**

మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నిర్వచనం చెబుతోందని దయాకర్ రెడ్డి కొనియాడారు. బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఆగకుండా, 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ బాధ్యతలను సైతం మహిళలకే అప్పగించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. కేవలం ఓటర్లుగానే కాకుండా, మహిళలను పాలకులుగా చేయాలన్న సంకల్పంతోనే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో చైర్మన్ సీట్లలో మెజారిటీ స్థానాలను వారికే రిజర్వ్ చేసినట్లు గుర్తుచేశారు. ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పనిభారంపై అర్చకులు ఆందోళన

## కొత్తగా నియామకాలు చేపట్టాలంటూ విన్నపం

**టీ మీడియా ,జనవరి 22 , తిరుమల :**



తిరుమల శ్రీవారి అర్చకులలో పనిభారంపై ఆందోళన నెలకొంది. ప్రతి సంవత్సరం స్వామివారికి 450కు పైగా ఉత్సవాలు, వేడుకలు నిర్వహిస్తుంటారు. వీటిని వంశపారంపర్య అర్చకులు, ముఖ్య అర్చకులు, అర్చకులు వైఖానస ఆగమశాస్త్రం ప్రకారం నిర్వహించడంలో భాగస్వాములు అవుతున్నారు. నిత్యోత్సవాలు, వారోత్సవాలు, పక్షోత్సవాలు, వార్షికోత్సవాలు నిర్వహించడంలో వారి పాత్ర చాలా కీలకమైనది. దీంతో తమ పై పని ఒత్తిడి నేపథ్యంలో కొత్తగా నియామకాలు చేపట్టాలని విన్నవిస్తున్నారు.

**ఇతరులను నియమించుకునేందుకు సుముఖత**

అర్చకులపై పని ఒత్తిడి నేపథ్యంలో వారు టీటీడీ ధర్మకర్తల మండలి ఛైర్మన్? బీఆర్? నాయుడు, ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) అనిల్?కుమార్? సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరిలకు ఇటీవల విన్నవించారు. వేద విద్యను అభ్యసించి ఆలయ కైంకర్యాలపై సనాతన సంప్రదాయాలు పాటిస్తూ కైంకర్యాలు చేసే నైపుణ్యం ఉన్న అర్హత గల వారిని అర్చకులుగా నియమించాలని వారు కోరారు.మిరాశీ వంశపారంపర్య అర్చకుల సలహాల మేరకు భర్తీ చేయాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ఆధారంగా నిర్ణయించి మిరాశీయేతర వ్యక్తులను కూడా భర్తీ చేయాలని, తద్వారా తమ సంప్రదాయాల అమలుతో పాటు తమకు ఒత్తిడి నుంచి ఉపశమనం కల్పించాలని విజ్ఞప్తి చేయగా టీటీడీ అధికారులు వారి అభ్యర్థనను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

**ఆ కుటుంబాల నుంచే**


తిరుమలలో మిరాశీ వంశపారంపర్య అర్చకులుగా నాలుగు కుటుంబాలు స్వామివారికి సేవలు చేస్తున్నారు. వీరి పర్యవేక్షణలో జీయంగార్లు కీలక పాత్ర వహిస్తున్నారు. ప్రధాన అర్చకులను గొల్లపల్లి, పెద్దింటి, పైడిపల్లి, తిరుపతమ్మగారి కుటుంబాల నుంచి మాత్రమే ఎంపిక చేస్తారు. ప్రస్తుతం శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో సుమారు 49 మంది అర్చకులు పని చేస్తున్నారు. అదే విధంగా ఈ కుటుంబాలకు 'చెందని'వారు కొందరు స్వామివారి ఆలయంలో కైంకర్యపరులు (అర్చకులు)గా సేవలు కొనసాగిస్తున్నారు.

**సమస్యల విషయానికి వస్తే**

మిరాశీ కుటుంబాల్లో ఎవరైనా మరణించినా లేదా ఆ ఇళ్లలోని మహిళలు రుతుస్రావం కారణంగా ఇంటికి దూరమైనా లేదా ఇతర నిషేధిత రోజుల్లో అయినా వారు తమ విధులను నిర్వర్తించడానికి అనుమతి లేదు. ఈ సమయంలో మిగతా అర్చకులపై పని భారం పడుతుంది. ఇలా సుమారుగా వారం నుంచి 10 రోజుల పాటు వారి సేవలు దూరమై ఇతర అర్చకులు ఇబ్బంది పడుతున్నట్లు సమాచారం. ఈ నాలుగు కుటుంబాల నుంచి సుమారుగా 30 మంది వరకు పని చేస్తున్నారు. వీరితో పాటు ఇతర అర్చకులు ఇటీవల వయోభారంతో ఉద్యోగ విరమణ చేస్తున్నారు. 2 ఏళ్లలో 6 నుంచి 7 ఈ జాబితాలో చేరనున్నారు. ఇతర ఆలయాల్లో ఉత్సవాలకు తిరుమల నుంచే అర్చకులు వెళ్తుంటారు. ఉత్సవాల సమయంలో ఎవరైనా సెలవు తీసుకుంటే గనక ఆ పని ఒత్తిడి మరింత తీవ్రంగా ఉంటుంది.

# మరో ఘోర బస్సు ప్రమాదం

**టీ మీడియా ,జనవరి 22 , నంద్యాల :**



బుధవారం అర్ధరాత్రి దాటాక, నెల్లూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఏఆర్బీసీవీఆర్ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు నంద్యాల జిల్లా శిరివెళ్లమెట్ట వద్ద ఘోర ప్రమాదానికి గురైంది. బస్సు టైరు పేలడంతో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్, క్లీనర్ అక్కడికక్కడే మృతిచెందారు. ఢీకొన్న వెంటనే బస్సుకు మంటలు అంటుకున్నాయి. అటుగా వెళ్తున్న డీసీఎం డ్రైవర్ బస్సు అద్దాలను పగులగొట్టడంతో 36 మంది ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. స్వల్ప గాయాలైన పదిమందికి పైగా ప్రయాణికులకు నంద్యాల ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

## -కేటీఆర్‌కు సిట్ నోటీసులు

**టీ మీడియా ,జనవరి 22 , హైదరాబాద్ బ్యూరో** :తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్? తన దర్యాప్తును ముమ్మరం చేసింది. తాజాగా బీఆర?స్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్?కు సిట్ నోటీసులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్?కి నోటీసులు ఇచ్చింది సిట్. రేపు విచారణకి రావాలని ఆదేశించింది. ఉదయం 11 గంటలకు విచారణకి రావాలని నోటీసుల్లో పేర్కొంది సిట్..ఇదిలా ఉండగా.. గత రెండ్రోజుల కిందట మాజీ మంత్రి హరీష్?రావును సిట్ అధికారులు 7 గంటలపాటు విచారించారు. అయితే.. విచారణ ముగిసిన అనంతరం తెలంగాణ భవన్?కు చేరుకున్న హరీష్? రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమకు ఉద్యమాలు కొత్త కాదని, మీలాగా పారిపోలేదని విమర్శించారు. ఈ అక్రమ కేసులు సమైక్య రాష్ట్రంలో చాలా పెట్టారని, మీరు ఇచ్చిన నోటీసులు తాము గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఉదయం మీ బామ్మర్ది బాగోతం బయట పెడితే సాయంత్రం తనకు నోటీసులు ఇచ్చారన్నారు. తాజాగా కేటీఆర్?కు సైతం నోటీసులు ఇవ్వడంతో ఈ కేసుపై ఆసక్తి నెలకొంది.



# తెలంగాణ, ఆంధ్ర జలవివాదం

- ఏపీపై ఒత్తిడి తెచ్చేలా అధికారుల యోచన



**టీ మీడియా ,జనవరి 22 , హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్ర నీటిహక్కుల విషయంపై ఆంధ్రప్రదేశ్?పై ఒత్తిడి తెచ్చేలా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులు భావిస్తున్నారు. పునర్విభజనకు ముందు చేపట్టిన ప్రాజెక్టుల నీటి కేటాయింపుల కోసం ఏపీ ఒప్పించేలా చర్చించాలని నిర్ణయించారు. ఆ మేరకు ఈనెల 30న కేంద్రం వద్ద జరిగే సమావేశంలో వినిపించాల్సిన వాదనపై నీటిపారుదల శాఖ కసరత్తు చేస్తోంది. పునర్విభజనకు ముందు తెలంగాణలోనిప్రాజెక్టులకు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన నీటి కేటాయింపులకు ఆంధ్రప్రదేశ్? కట్టుబడి ఉండేలా ఒత్తిడి తేవాలని నీటిపారుదల శాఖ కసరత్తు ప్రారంభించింది. పునర్విభజన తర్వాత రాష్ట్రంలో పెరిగిన సామర్థ్యం మేరకు నీటికేటాయింపులని ట్రైబ్యునల్? నిర్ణయిస్తుందని, పునర్విభజనకు ముందు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన నీటి కేటాయింపులకి ఏపీ అంగీకారం తెలిపేలా ఒత్తిడి తేవాలని నిర్ణయించినట్లు తెలిసింది.

**ఈ నెల 30న సమావేశం**
రెండు రాష్ట్రాలకు మధ్య జలవనరులకు సంబంధించిన అంశాలపై కేంద్ర జలసంఘం ఛైర్మన్? నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ మొదటి సమావేశం ఈ నెల 30న జరగనుంది. ఆ సమావేశం ఎజెండా ఖరారుకే పరిమితమయ్యే అవకాశం ఉన్నా పునర్విభజనకు ముందు జీవోలు ఇచ్చి చేసిన కేటాయింపులపైనే మొదట ఓఅంగీకారానికి రాగలిగితే పాలమూరు-రంగారెడ్డితో సహాకృష్ణాబేసిన్?లోని ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవచ్చనే అభిప్రాయంతో ప్రభుత్వం ఉందని నీటిపారుదల శాఖ వర్గాలు తెలిపాయి.

**పునర్విభజనకు ముందు దేనికి ఎన్ని టీఎంసీలంటే?**
ఏపీ పునర్విభజనకు ముందు కల్వకుర్తిని 25, నెట్టెంపాడు 22, ఎస్?ఎల్?బీసీ 3, కోయిల్?సాగర్?ని 3.9 టీఎంసీలతో చేపట్టారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాలనుంచి నీటిని తీసుకొనేలా 70 టీఎంసీలతో, కొడంగల్?ఎత్తిపోతలను 7.1, డిండి ఎత్తిపోతలను 30 టీఎంసీలతో చేపట్టేందుకు పునర్విభజనకు ముందే అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. పునర్విభజనకు ముందు పనులు చేపట్టిన ఉత్తర్వులిచ్చిన ప్రాజెక్టుల సామర్థ్యం 188 టీఎంసీలుంటే ఆ తర్వాత వాటి సామర్థ్యం304 టీఎంసీల వరకు పెరిగింది.మొదట 188 టీఎంసీలపై ఆంధ్రప్రదేశ్? సానుకూలత వ్యక్తంచేస్తే ఆతర్వాత పెరిగిన సామర్థ్యం మేరకు కేటాయింపుల గురించి ట్రైబ్యునల్?లో తేల్చుకోవచ్చని నీటిపారుదలశాఖవర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి వద్ద జరిగిన సమావేశంలో ఇదే అభిప్రాయం వ్యక్తమైనట్లు తెలిసింది. కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్?సాగర్, ఎస్?ఎల్?బీసీ మినహా మిగిలిన ప్రాజెక్టుల ఇన్వెస్టిగేషన్?కి మాత్రమే అప్పట్లో జీవోలిచ్చారని ఏపీ పేర్కొంది. ఆ ప్రకారం 81 టీఎంసీల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులే ఉంటాయి. అందులో కోయిల్?సాగర్?కు బచావత్? ట్రైబ్యునల్? కేటాయింపులున్నందున 77 టీఎంసీల గురించే ఆంధ్రప్రదేశ్? మాట్లాడుతోందని నీటిపారుదల శాఖవర్గాలు వివరిస్తున్నాయి. ఐతే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రధాన లక్ష్యంగా ఒత్తిడి చేయాలనే ఆలోచనతో తెలంగాణ ఉన్నట్లు తెలుస్తోంది.

**ఆ ప్రాజెక్టులకు కేటాయింపులు లేవు**
ఆంధ్రప్రదేశ్?లో హంద్రీనీవా, గాలేరు-నగరి, వెలిగొండ, తెలుగుగంగ ప్రాజెక్టులకు కేటాయింపులు లేవు. వాటి సామర్థ్యం 150.5 టీఎంసీలు. తెలుగుగంగకు బ్రిజేశ్? కుమార్? ట్రైబ్యునల్? 25 టీఎంసీలు కేటాయించినా, ఆ తీర్పు అమల్లోకి రాలేదు. ప్రస్తుతం రెండు రాష్ట్రాల వాదనలు వింటున్న ట్రైబ్యునల్? ముందు ఆ అంశం ఉంది. పునర్విభజనచట్టం ప్రకారం నిర్మాణంలో ఉండి పూర్తి చేయాల్సిన ప్రాజెక్టుల్లో కల్వకుర్తి, నెట్టెంపాడు, ఎస్?ఎల్?బీసీ, హంద్రీనీవా, గాలేరు-నగరి, వెలిగొండ, తెలుగుగంగ ఉన్నాయి. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల, కొడంగల్? సహా కృష్ణాబేసిన్?లోని ప్రాజెక్టుల విషయంలో ఆంధ్రప్రదేశ్? సానుకూలంగా స్పందిస్తేనే మిగిలిన అంశాలపై చర్చల గురించి ఆలోచించాలనే అభిప్రాయంతో రాష్ట్రప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.
ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నీళ్ల సమస్యల విషయంలో తాము వివాదాలు కోరుకోవడం లేదని పరిష్కారం కోరుకుంటున్నామన్నారు. రాజకీయ ప్రయోజనాలు కాదు ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నామని ఆయన వివరించారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పొరుగు రాష్ట్రం సహకారం ఉండాలని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రెండు రాష్ట్రాలు(ఏపీ, తెలంగాణ) పరస్పరం సహకరించుకున్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని అశాభావం వ్యక్తం చేశారు.




# బిజెపి బైక్ ర్యాలీ

**టీ మీడియా ,జనవరి 22 ,దేవరకద్ర :**
దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బైక్ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కొత్తగా అయినటువంటి దేవరకద్ర మున్సిపాలిటీ అన్ని వార్డులో బీజేపీ గెలిచి మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు సూచించారు.దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే బిజెపి జెండా ఎగురవేయాలని, మున్సిపాలిటీకి వచ్చే నిధులన్నీ కేంద్ర ప్రభుత్వానివే అని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు,తెలంగాణ ఓబిసి కన్వీనర్ దేవన్నసాగర్, దేవరకద్ర మునిసిపాలిటీ ఇన్చార్జ్ కొండా వెంకటేశ్వర రెడ్డి, సత్యనారాయణ, నాగిరెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, శ్రీశైలం చారి,కెపిఆర్ యూత్ అధ్యక్షుడు రాజు, హోటల్ అంజి, తిమ్మన్న, రాచాల రాజు,వెంకటేష్, గణేష్, దేవరకద్ర మున్సిపాలిటీ చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

## మేడారంలో హెలికాప్టర్ రైడ్స్ షురూ..

**టీ మీడియా ,జనవరి 22 ,మేడారం:**

మహాజాతర మరికొన్ని రోజుల్లో ప్రారంభంకాబోతోంది. ఇప్పటికే వేలాదిమంది భక్తులు మేడారం చేరుకుని సమ్మక్క సారలమ్మలకు ముక్కులు చెల్లించుకుంటున్నారు. మొక్కితె వరమిచ్చే వనదేవతలకు భక్తులు బంగారం సమర్పిస్తూ భక్తిపారవశ్యంలో మునిగితేలు తున్నారు. కాగా ములుగు జిల్లా మేడారంలో హెలికాప్టర్ రైడ్స్ షురువయ్యాయి. తాడ్వాయి మండలం ఎలుబాక నుండి మేడారం ఏరియల్ వ్యూ వీక్షించేందుకు హెలికాప్టర్? సేవలు నడపనున్న టూరిజం శాఖ తాజాగా తెలిపింది . పడిగాపూర్ వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. 6-7 నిమిషాల జాతర విహంగ వీక్షణ జాయ్ రైడ్ కు ఒక్కొక్కరికి రూ.4,800 ఛార్జీగా నిర్ణయించారు. హనుమకొండ నుండి మేడారం అప్ డౌన్ కు రూ.35,999 ఛార్జీగా నిర్ణియించారు. ఈనెల 31 వరకు ఉ.8 గంటల నుండి సాయంత్రం 5.20 వరకు అందుబాటులో ఉండనున్నాయి హెలికాప్టర్ రెడ్స్.

## గోమాతకు అంతక్రియలు

**టీ మీడియా జనవరి 22, టేక్మాల్ ప్రతినిధి:**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్పల్లి గ్రామంలో గురువారం గోమాతకు అంతక్రియాలు నిర్వహించారు. ఆలయానికి విడిచిన ఆవుల్లో ఒకటి లేక దూడకు జన్మనిచ్చింది. కాగా ఆ లేగ దూడ అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆలయ కమిట చైర్మన్ బన్వరాజ్ ఆధ్వర్యంలో భజన గీతాలు ఆలపించుకుంటు గ్రామంలోని వీరులగుండా వెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. ఇందులో వీరశైవలింగాయత్ సంఘం అధ్యక్షులు వినోద్ పాటిల్, గ్రామ సర్పంచ్ అవినాష్ కుమార్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గోపాల్, ఉప సర్పంచ్ మధవి నాగభూషణం. వార్డు మెంబర్లు శ్రీశైలం, లక్ష్మీ, రవిశంకర్. లీగాయత్సంఘం సభ్యులు ఈశ్వరప్ప, శ్రీశైలం, శివమాల దీక్ష వరులు రాజు, గణేష్, గ్రామస్తులు రాములు, సంగయ్యలతో పాటు తదితరులున్నారు.

## జోరుగా ఇసుక అక్రమ రవాణాలు

**టీ మీడియా ,జనవరి 22 ,బూర్గంపాడు :**

మండలం సారపాక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది, ఈ విషయమై ఒకరోజు ముందు ఈ అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ గారు ప్రత్యేక దృష్టి సారించి, గోదావరి నదిలోకి ట్రాక్టర్లు వెళ్లకుండా అడ్డుగా సిమెంట్ స్తంభాలు వేసి, ఇనుప తీగలతో దారి మూసివేసిన కానీ, మమ్మల్ని ఎవరు ఆపలేరు అనే నినాదంతో ముందుకు వెళ్తున్న ఇసుక మాఫియా, వేసిన కంచెను తొలగించి మళ్ళీ ఈరోజు నుండి ఎడ్ల బండ్ల సహాయం తో మళ్ళీ ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు, అధికారులు ఇన్ని జాగ్రత్తలు తీసుకున్న కానీ అక్రమ ఇసుక రవాణా జరుగుతానే ఉంది, ఇంకా ఏలాంటి చర్యలు తీసుకుంటే దీనిని నివారించగలము అని, దీనికి శాశ్వత పరిష్కారం తీసుకోవాలని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

## ప్రజలకు మెరుగైన పాలన అందించాలి

- మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్

**టీ మీడియా, జనవరి 22,కామేపల్లి :**

ఉన్నతమైన చదువులోఉన్నా వారి సూచనలతో గ్రామప్రగతిసాధ్యమవుతుందని, వారినిస్ఫూర్తిని తీసుకొని విద్యార్థులు ముందుకుపోవాలని మండల విద్యాశాఖ అధికారి వెంకట్ అన్నారు. మండల పరిధిలోని రుక్కీతండా గ్రామంలో నూతనంగా ఏర్పాటు అయినాపాలకవర్గసన్మానోత్సవములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుగులోత్ రమాదేవి మాట్లాడుతూ కుటుంబం అభివృద్ధికావలన్న అది కేవలం విద్యతో మాత్రమే సాధ్యమవుతుందని ఆమె అన్నారు. గ్రామ పాలకవర్గము విద్య కోసం అధిక ప్రాధాన్యతని స్తుందని ఆమె అన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.లలిత .. వై.శ్రీనివాసరావు. పి రాములు.టి. వెంకన్న. ఎల్. శంకర్.ఉప సర్పంచ్ పి సాంబయ్య. వార్డు మెంబర్లు బి బుజ్జి. జె. కవిత. యు నాగార్జున.జి. కిసన్. కే. రామ్మూర్తి. జి.మంగ్య. అంగన్వాడి ఆశలుగ్రామ పెద్దలు. తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ జయంతి వేడుకలు

**టీ మీడియా ,జనవరి 22, తిరుమలయపాలెం :**

దేశ స్వతంత్ర పోరాటం లో అగ్నిజ్వలన దూసుకెళ్లిన మహానేత నేత సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు మందడి ఇజ్రాయిల్ తెలిపారు.ఈ కార్యక్రమం పార్టీలకతీతంగా నిరసన నిర్వహించనుండగా మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు సామాజిక కార్యకర్తలు, యువత, విద్యార్థులు, అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# కృష్ణారెడ్డికి నివాళులర్పించిన నామ నాగేశ్వరరావు, వృద్ధి రాజు రవిచంద్ర

**టీ మీడియా,జనవరి22, సింగరేణి (కారేపల్లి):**

బి ఆర్ యస్ సీనియర్ నాయకుడు దాచేపల్లి కృష్ణారెడ్డిని కోల్పోవడం బాధాకరం అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. కారేపల్లి మండలం గాదెపాడులో బుధవారం గుండెపోటుతో మృతి చెందిన బీఆర?స్ సీనియర్ నాయకుడు దాచేపల్లి కృష్ణారెడ్డి భౌతిక కాయానికి గురువారం వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వేరువేరుగా గాదెపాడు చేరుకున్న వారిద్దరూ మాట్లాడుతూ కృష్ణారెడ్డి కుటుంబానికి బిఆర?స్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని అన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి,ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, బిఆర?స్ జిల్లా యూత్ విభాగం నాయకులు ముత్యాల వెంకట అప్పారావు,మాజీ జెడ్పిటిసి ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు,ధరావత్ మంగీలాల్,అడప పుల్లారావు, బానోత్ దేవుల నాయక్, హనుమకొండ రమేష్, కొండబోయిన నాగేశ్వరరావు, తాత వెంకన్న,బానోత్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కారేపల్లి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు కుటుంబాన్ని, పరామర్శించి, వెంకటేశ్వర్లు భార్య జడల వసంత, కుమారుడు కళ్యాణ్ లను పరామర్శించారు.



## సింగరేణి మండలం ఒక మంచి నాయకున్ని కోల్పోయింది

- మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

**టీ మీడియా,జనవరి22, సింగరేణి (కారేపల్లి):**

ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని గాదెపాడు గ్రామానికి చెందిన బిఆర?స్ నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ గాదపాడు గ్రామానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యే వెంట నివాళులర్పించిన వారిలో మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ ముత్యాల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ మంగీలాల్, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, గుగులోత్ సురేష్, ఎంపీటీసీ భూక్యా సోని జామ్లా, రామూర్తి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు భూక్య రంగారావు, తదితరులు నివాళులర్పించారు.

## ఐటీసీలో కార్మికుడికి తీవ్ర గాయాలు

- భద్రతా ప్రమాణాలపై విమర్శలు

**టీ మీడియా,జనవరి22, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :**

భద్రాచలం పరిధిలో ఉన్న ఐటీసీ కర్మాగారంలో మరో ప్రమాదం చోటుచేసుకుంది.ఐటీసీ కర్మాగారంలోని "యు.వి.ఆర్" కాంట్రాక్ట్ పరిధిలోని చిప్పర్ హౌస్ విభాగంలో క్యాజువల్ కార్మికుడిగా పనిచేస్తున్న భద్రాచలానికి చెందిన ఓ కార్మికుడు విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదానికి గురయ్యాడు.పని చేస్తుండగా కన్వేయర్?లో పడిపోవడంతో కార్మికుడి కాలు విరిగిపోయినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడి సిబ్బంది అప్రమత్తమై అతడిని ప్రథమ చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాదుకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది.ఐటీసీ కర్మాగారంలో భద్రతా ప్రమాణాలపై ఇప్పటికే పలుమార్లు విమర్శలు వస్తున్న తరుణంలో, మరోసారి ఇలాంటి ప్రమాదం చోటుచేసుకోవడం పట్ల కార్మిక వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా క్యాజువల్ కార్మికుల భద్రతపై సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.
ఈ ఘటనపై కర్మాగార యాజమాన్యం స్పందించి ప్రమాదానికి గల కారణాలను విచారించి బాధిత కార్మికుడికి తగిన న్యాయం చేయాలని స్థానికులు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి..

## ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్మికుల డిమాండ్స్ డే

- 12న జాతీయ సమ్మెను

**జయప్రదం చేద్దాం**


ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్( సిఐటియు అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ముద్రించిన డిమాండ్ బ్యాడ్జీలు ధరించి డిమాండ్ల సాధనకై ఖమ్మం డిపో వద్ద ఆర్టీసి ఉద్యోగులు డిమాండ్స్ డే పాటించారు. గురువారం ఉదయం ఖమ్మం డిపో వద్ద డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య ఉపాధ్యక్షులు గుర్రం రామారావు ల ఆధ్వర్యంలో జరిగిన "డిమాండ్స్ డే" బ్యాడ్జీల కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక,ప్రజా వ్యతిరేఖ విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు,స్వతంత్ర ఫెడరేషన్ లు 2026 ఫిబ్రవరి 12 న ఒక్కరోజు జాతీయ సమ్మె కు ఇచ్చిన పిలుపుపై ఆర్టీసీ కార్మికులు కూడా పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ డబ్ల్యూ ఎఫ్ విస్తృత స్థాయి రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు.అందుకని ఆర్టీసీలోని కార్మికులందరూ ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజున డిమాండ్ బ్యాడ్జీలు ధరించడం తో పాటుగా కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12 న కార్మికవర్గం చేస్తున్న సమ్మె పోరాట స్రవంతిలో ఆర్టీసీ కార్మికులం కూడా భాగస్వామ్యం అయి సమ్మెను జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు.డిపో కమిటీ కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య ఉపాధ్యక్షులు గుర్రం రామారావుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ సహాయ కార్యదర్శి వి.రమేష్, కోశాధికారి పగిళ్లపల్లి నరసింహారావు డిపో కమిటీ నాయకులు రామకృష్ణ(ఆర్కేనాయుడు), ఓ.రాంబాబు, బుగ్గవీటిలింగమూర్తి, సురేష్,కోటి,వేణు, కృష్ణ, లాల్బీ, లలిత, లక్ష్మి,రమ, ప్రదీప్, శ్రీదేవి, ఉమారాణి, మీసాలరవి, నాగమణి ,దివ్య, మణి, యండి.గౌస్ పాషా, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


## యూపీలో పరువు హత్య..

- సోదరి, ఆమె ముస్లిం ప్రియుడి హత్య

**టీ మీడియా, జనవరి 22, మొరాదాబాద్**

ఉత్తర్రప్రదేశ్ మొరాదాబాద్లో పరువు హత్య సంచలనంగా మారింది. ముస్లిం యువకుడు, హిందూ యువతి ప్రేమించుకోవడంతో, ఇద్దరి మతాలు వేరు కావడంతో సోదరి అన్నయ్యలే ఇద్దరిని హత్య చేసినట్లు తేలింది. వీరిద్దరి మృతదేహాలు సమీపంలోని ఒక అటవీ ప్రాంతంలో లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. యువతిని 19 ఏళ్ల కాజల్, యువకుడిని 27 ఏళ్ల అర్మాన్?గా గుర్తించారు. వీరిద్దరిది మొరాదాబాద్?లోని ఉమ్రీ సబ్జీపూర్ గ్రామం: గుడిలో పెళ్లి.. ప్రేమ జంటపై యువతి కుటుంబ సభ్యుల దాడి..పోలీసుల కథనం ప్రకారం.. మూడు రోజుల క్రితం అర్మాన్, కాజల్ అదృశ్యమయ్యారు. అర్మాన్ కనిపించడం లేదని హనీఫ్ తండ్రి ఫిర్యాదు చేశాడు. అదే సమయంలో కాజల్ కూడా కనిపించడం లేదని పోలీసులు గుర్తించారు. కాజల్ ముగ్గురు సోదరులను విచారించగా, ఇద్దరిని చంపినట్లు ఒప్పుకున్నారు. వీరిద్దరిని పూడ్చిపెట్టిన ప్రాంతానికి పోలీసులు వెళ్లారు. నిన్న సాయంత్రం మృతదేహాలను వెలికితీశారు. అర్మాన్, కాజల్ చేతులు, కాళ్లు కట్టేసి ఆ తర్వాత వీరిద్దరిని చంపేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు.కాజల్ ముగ్గురు సోదరులపై హత్య కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ నేరం మతపరమైనగొడవకుదారితీయకూడదని పోలీసులు గ్రామంలో భారీగా మోహరించారు. ఈ ఘటనపై అర్మాన్ సోదరి మాట్లాడుతూ.. అర్మాన్, కాజల్ మధ్య రిలేషన్ ఉందని తమకు తెలియదని చెప్పింది. అర్మాన్ నాలుగేళ్లు సౌదీ అరేబియాలో పనిచేశాడు. మూడు నెలల క్రితం సొంత ఊరికి వచ్చాని ఆమె పేర్కొంది.

## సీఎంఆర్ఫ్ చెక్కుల అందజేత

**టీ మీడియా ,జనవరి 22,పెబ్బేరు :**


పెబ్బేరు మండలంలోని బునాదిపురం గ్రామానికి చెందిన వజగౌని మహేశ్వరి నందిపేట రేణుక మేకల శిరీష మారమోనీ కురుమూర్తి సీఎంఆర?ఫ్ సహాయ నిధి కి అప్లై చేసుకోగ ఏమ్మెల్యే మేఘారెడ్డి సీఎంఆర?ఫ్ చెక్కులను వజగౌని మహేశ్వరి కి 16000 మేకల శిరీష కి 15500 నందిపేట రేణుక కి 16000 మారమని కురుమూర్తి మారమోను కురుమూర్తి కి 11500చెక్కులను లబ్ధిదారులకు అందించిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ కాంటెస్టెడ్ సర్పంచ్ వనం మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధితులకు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కోరి నరేందర్ వజగౌని కృష్ణయ్య గౌడ్ శ్యాంసుందర్ గుడిసె మహేష్ ఇరపాగా రాముడు బత్తినీ బాలస్వామి గుడిసే రామకృష్ణ, బత్తిని బాలకిస్టి గుమ్మడి అంజన్న మారమని రాజు వనం శివరాజు ఎండి షాలు మరియు లబ్ధిదారు.

## త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడండి

- తుంబూరు దయాకర్ రెడ్డి

**టీ మీడియా ,జనవరి 22, కూసుమంచి:**


మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణం గల వాటర్ ట్యాంక్ కు గత 20 రోజులుగా వాటర్ ఎక్కకపోవడంతో కూసుమంచి సర్పంచ్ కొండా కృష్ణవేణి మహిపాల్ , పాలకవర్గ సభ్యులు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి తెలపగా వారు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి కి తెలపగా వారు వెంటనే స్పందించిసంబంధిత వారితో మాట్లాడి సమస్యను తెలుసుకుని యుద్ధ ప్రాతిపదికన గంగబండతండా తండా వద్ద గేటు వాల్లను రిపేరు చేసి కూసుమంచి మండల కేంద్రానికి త్రాగునీరు అందించాలని ఆదేశించడం జరిగింది. అందులో భాగంగా శాఖకు సంబంధించినవారు కూసుమంచి మండల కేంద్రంని పరిశీలించి వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు సమస్య తలెత్తకుండా అందిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నీరజ ఉప సర్పంచ్ చేన్ను వెంకటరమణవార్డు సభ్యులు కొక్కిరేణి రామనాథం చెరుకుపల్లి వీరయ్య అంతోటి వెంకన్న గ్రామస్తులు పరిశీలించారు.

# లక్షల కోట్లు పెట్టుబడులు

## మారనున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా రూపురేఖలు

**టీ మీడియా ,జనవరి 22 , ఉమ్మడి ప్రకాశం :**
సముద్ర తీర ప్రాంతంలో పారిశ్రామికీకరణకు ప్రభుత్వం నడుం బిగించడంతో ఉమ్మడి ప్రకాశం జిల్లా వాసులకు ఎంతో మేలు జరగనుంది. ప్రధానంగా లక్షల కోట్ల పెట్టుబడులు తరలిరావడంతో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా జిల్లా వాసులకు ఎంతో మేలు జరగనుంది. ఉపాధి అవకాశాలు మెరుగైతే ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి వలసలకు అడ్డుకట్ట పడుతుంది.



**విశాఖపట్నంలో మాదిరి ఇక్కడ రిఫైనరీ**

ఉప్పలపాడు మండలం కరేడులో ఇండోసోల్ ప్రాజెక్టు రూ.60 వేల కోట్లతో చేపడుతున్నారు. ఇదే వరుసలో బీపీసీఎల్? ఆధ్వర్యంలో రూ.లక్ష కోట్ల మేర పెట్టుబడులు తరలివస్తున్నాయి. విశాఖపట్నంలో మాదిరి ఇక్కడ కూడా రిఫైనరీ ఏర్పాటు కానుంది. వీటికి సంబంధించి భూసేకరణ వడివడిగా జరుగుతోంది. క్షేత్రస్థాయిలో ఇబ్బందులను అధిగమించి భూసేకరణ జరిపేందుకు జిల్లా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

**సరకు రవాణాకు చెన్నై వెళ్లాల్సిన అవసరం లేకుండా**

రామాయపట్నం పోర్టు పనులు 80 శాతం పూర్తయినట్లు ఇటీవల కలెక్టర్? రాజాబాబు పోర్టు పనుల పరిశీలనకు వెళ్లినప్పుడు గుత్తేదారు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. పోర్టు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసి ఏప్రిల్? నాటికి అప్పగిస్తామని తెలిపారు. సరకు రవాణాకు చెన్నై వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడ నుంచి నేరుగా ఎగుమతి చేసుకోవచ్చు. పోర్టులో కార్యకలాపాలు మొదలైతే ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి ఉపాధి లభించనుంది.ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన గ్రానైట్?ను ఎగుమతి చేయవచ్చు. కొత్తపట్నం సముద్ర తీరంలో మత్స్య ఉత్పత్తుల ఎగుమతులు మెరుగయ్యేలా హార్బరు నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే స్థలం ఎంపిక పూర్తయింది. నిర్మాణం ప్రారంభమైతే ఇక్కడి మత్స్యకారులకు మేలు జరుగుతుంది. దీనికి అనుబంధంగా ప్రాసెసింగ్? యూనిట్లు, శీతల గదులు వంటివి అందుబాటులోకి రావడంతో మరింత మందికి పని దొరుకుతుంది.

**నియోజకవర్గానికో ఎంఎస్ఎంఈ పార్కు**

ప్రతి నియోజకవర్గంలోనూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల (ఎంఎస్?ఎంఈ) స్థాపనను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఔత్సాహికులతో సంప్రదింపులు జరిపి సంస్థలు స్థాపించే విధంగా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇవి అందుబాటులోకి వస్తే పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో దశల వారీగా ఎంఎస్?ఎంఈ పార్కులు/ ఫ్లాటెడ్? ఫ్యాక్టరీ కాంప్లెక్సులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి దశలో 56 పార్కులను అభివృద్ధి చేస్తోంది. మొత్తం 175 పార్కుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో 122, ప్రైవేటు భాగస్వామ్యంతో 53 పార్కులను అభివృద్ధి చేయాలనుకుంది. ఇక్కడ మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను రుణంగా తీసుకునేందుకు ఏపీఐఐసీకి ప్రభుత్వం అనుమతించింది.

**క్లస్టర్ల ప్రత్యేకతలు:**

విశాఖపట్నంలో మెరైన్, ఫార్మా క్లస్టర్?: సముద్ర ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్, ఫార్మా, బయోటెక్? ఎగుమతులు, మూలపేట: ఇంటిగ్రేటెడ్ సీఈటీపీలు, లాజిస్టిక్స్, శిక్షణ కేంద్రాల ఏర్పాటు ద్వారా ఫార్మా, బయోటెక్, రసాయనాల ఎగుమతులకు అవకాశం,రాంబిల్లి: నౌకాదళానికి అవసరమైన రక్షణ పరికరాల తయారీ జోన్, హై సెక్యూరిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్,కాకినాడ: పెట్రోలియం లాజిస్టిక్స్, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు,మచిలీపట్నం: లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్?తో ఈవీ, ఆభరణాల తయారీ సెజ్, ఆటో విడిభాగాల తయారీ,రామాయపట్నం: ఈ ప్రాంతంలో చమురు నిల్వలు, మిశ్రమం, అంతర్గత పంపిణీ కనెక్టివిటీ బలోపేతం,దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్: మెరైన్ సెజ్, రోబోటిక్ షిప్‌యార్డు, మాడ్యులర్ డ్రై డాక్‌యార్డులతో ఎకోసిస్టమ్ అభివృద్ధి,కృష్ణపట్నం ఎలక్ట్రానిక్స్, క్లీన్ ఎనర్జీ క్లస్టర్: క్లీన్‌టెక్, ఎలక్ట్రానిక్స్ పార్క్, సౌర విద్యుత్, కార్ల ఎగుమతికి వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు

# నైనీ కోల్ బ్లాక్ వివాదం

## రంగంలోకి కేంద్ర బృందం

**టీ మీడియా ,జనవరి 22 , హైదరాబాద్ బ్యూరో :**
నైనీ కోల్ బ్లాక్ టెండర్ల వివాదం కొత్త మలుపు తిరిగింది. ఈ వివాదంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్రం ఓ విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఇద్దరు కేంద్ర బొగ్గు శాఖ అధికారులతో కూడిన ఈ బృందం త్వరలో రాష్ట్రానికి రానుంది. బొగ్గుశాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు త్వరలో రాష్ట్రానికి వచ్చి నైనీ కోల్ బ్లాక్ టెండర్ల రద్దుపై విచారణ జరపనున్నారు. గత నవంబర్ 28న నైనీ కోల్‌బ్లాక్‌లో బొగ్గు తవ్వకానికి సంబంధించి సింగరేణి జారీ చేసిన నోటిఫికేషన్, ఆ తర్వాత దాన్ని రద్దు చేయడానికి గల కారణాలపై ఈ కమిటీ దర్యాప్తు చేయనుంది. ఇతర బొగ్గు కంపెనీలు ఈ విధానంలో ఎలా అనుసరిస్తున్నాయనే అంశాలపై కమిటీ ఆరా తీయనుంది. ఇద్దరు సభ్యులతో కూడిన కమిటీ దర్యాప్తు అనంతరం 3 రోజుల్లో నివేదికను కేంద్రానికి సమర్పించనుంది



**నిన్ననే కేంద్రం సీరియస్**

ఒడిశాలోని నైనీ ప్రాంతంలో సింగరేణికి బొగ్గు గనులు ఉన్నాయి. ఇక్కడ బొగ్గు గని అభివృద్ధి, నిర్వహణ ఎంపికకు టెండర్లు ఆహ్వానించింది. అయితే టెండర్ల స్వీకరణలో లోపాలెందుకు తలెత్తాయని బుధవారమే సింగరేణి సంస్థను కేంద్ర బొగ్గుగనుల శాఖ ప్రశ్నించింది. దిల్లీలోని శాస్త్రి భవన్‌లోని బొగ్గుగనుల కార్యాలయంలో ఆ శాఖ సంయుక్త కార్యదర్శి కె.సంజీవ్‌కుమార్ అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నైనీ బొగ్గు గని టెండర్లపై సమీక్ష జరిపారు.

**పాలకమండలి నిర్ణయాలపై అసంతృప్తి**

సింగరేణి పాలకమండలి(బోర్డు)లో కృష్ణభాస్కర్ ఛైర్మన్ కాగా, కేంద్ర బొగ్గుశాఖ జాయింట్ సెక్రటరీతో పాటు రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి, సింగరేణి డైరెక్టర్లు సభ్యులుగా ఉన్నారు. సంస్థ తీసుకున్న నిర్ణయాలకు పాలకమండలి ఆమోదం తప్పనిసరి. నైనీ గని ఎంఓడీ టెండర్ల ప్రక్రియలో సంస్థ విధించిన నిబంధనలపై పాలకమండలి ముందే లోతుగా ఎందుకు చర్చించలేదని ఆయన ప్రశ్నించినట్లు సమాచారం. ఒకవేళ చర్చించి ఉంటే ఇప్పుడు అవినీతి ఆరోపణలు ఎందుకు వస్తున్నాయన్నారు. దీంతో పాటు సైట్ విజిట్ వివాదాన్ని కూడా ప్రస్తావించారు. సైట్ విజిట్ ధ్రువీకరణ పత్రాన్ని టెండర్? వేయదలచిన కంపెనీలకు ఎందుకు ఇవ్వడం లేదని కూడా ఆయన ప్రశ్నించినట్లు తెలుస్తోంది.

**త్వరలో మళ్లీ కొత్త టెండర్ల కోసం ఉత్తర్వులు**

అయితే టెండర్ల దాఖలుకు ఈరోజు నుంచి ఈ నెల 29 వరకూ సమయం ఇచ్చామని సింగరేణి అధికారులు వివరించినట్టు తెలుస్తోంది. టెండర్ల స్వీకరణ ప్రారంభమే కానందున, వాటిని తిరస్కరించే ప్రశ్న ఉత్పన్నం కాదని వారు చెప్పినట్లు సమాచారం. తమపై ఆరోపణలు చేస్తున్నారని వారు సమాధానమిచ్చారని తెలుస్తోంది. అయితే ఆరోపణలు రాగానే టెండర్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారని వారు తెలిపారు. దీనిపై పాలకమండలి భేటీలో చర్చించి ఉత్తర్వులు జారీ చేస్తామని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ వివాదంపై మరింత స్పష్టత కోసం కేంద్రం ఇవాళ ఇద్దరు సభ్యుల బృందంతో కమిటీ ఏర్పాటు చేసింది. త్వరలోనే వారు టెండర్ ప్రక్రియ, వివాదాలపై విచారణ జరపనున్నారు.సింగరేణి సంస్థలో కేంద్రానికి 49%, రాష్ట్ర ప్రభుత్వానికి 51% వాటాలున్నాయి. సంస్థ నిర్వహణ అంతా తెలంగాణ ప్రభుత్వం నియమించిన సీఎండీ ఆధ్వర్యంలోనే జరుగుతుంది. టెండర్ల నిబంధనల రూపకల్పన సహా అన్ని నిర్ణయాలు తీసుకోవడానికి సంస్థ పాలకమండలికే పూర్తి అధికారాలున్నాయి. కేంద్ర బొగ్గుశాఖ సంయుక్త కార్యదర్శి పాలకమండలిలో సభ్యుడిగా ఉన్నా సూచనలకు మాత్రమే పరిమితం.

**2016లోనూ ఇదే తరహా వివాదం**

నైనీ ఎంఓడీపై గతంలోనే ఇలాంటి వివాదమే తలెత్తింది. 2016లో కూడా సంస్థ నైనీ ఎంఓడీపై టెండర్ ప్రకటన జారీ చేసింది. అయితే ఇందులో నిబంధనలు పాటించడం లేదని అప్పుడు ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి ప్రధాని మోదీకి ఫిర్యాదు చేశారు. దాంతో టెండర్ల ప్రకటనను రద్దు చేశారు. తిరిగి గత నవంబరులో ప్రకటన జారీ చేసి... ఈ నెల 29 వరకూ టెండర్ల స్వీకరణకు గడువు నిర్ణయించారు. అయితే మళ్లీ నిబంధనలు పాటించడం లేదన్న ఆరోపణలు రావడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది.

# రైతుల తర్వాత ఇప్పుడు కార్మికులా

## ఎంజైరేగా రద్దుపై రాహుల్ గాంధీ ఫైర్

**టీ మీడియా ,జనవరి 22 , ఢిల్లీ బ్యూరో :**
కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పేదల పొట్టకొట్టేలా వ్యవహరిస్తోందని, గతంలో రైతులపై ప్రయోగించిన అస్త్రాలనే ఇప్పుడు నిరుపేద కార్మికులపై ప్రయోగిస్తోందని లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన 'జాతీయ ఉపాధి హామీ కార్మికుల సదస్సు'లో పాల్గొన్న రాహుల్, మోదీ సర్కార్ తీరును ఎండగట్టారు. గతంలో నల్ల వ్యవసాయ చట్టాలను తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టినట్లే, ఇప్పుడు కొత్త చట్టంతో కూలీలను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు.

**రైతుల్లాగే పోరాడాలి**

నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పోరాడినట్లు కార్మికులు ఉద్యమించాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. "కొన్నేళ్ల క్రితం మోదీ ప్రభుత్వం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తెచ్చింది. అప్పుడు దేశంలోని రైతులంతా ఏకమయ్యారు. ప్రభుత్వంపై ఉమ్మడిగా ఒత్తిడి తెచ్చారు. దీంతో కేంద్రం దిగిరాక తప్పలేదు. ఆ చట్టాలను వెనక్కి తీసుకుంది. ఇప్పుడు మీ వంతు వచ్చింది. కార్మికులంతా ఏకమైతేనే ప్రభుత్వం దిగి వస్తుంది. కొత్తగా తెచ్చిన వీబీ–జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసేదాకా పోరాడాలి" అని రాహుల్ పిలుపునిచ్చారు.దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని రాహుల్ విమర్శించారు. "మోదీ కోరుకుంటున్న 'భారతదేశ మోడల్' చాలా ప్రమాదకరమైనది. దేశంలోని ఆస్తులన్నీ కొద్దిమంది చేతుల్లోనే ఉండాలి. పేద ప్రజలంతా అదానీ, అంబానీలపై ఆధారపడి బతకాలి. ఇదే బీజేపీ విధానం. ఒక రాజు మాత్రమే అన్ని నిర్ణయాలు తీసుకునేలా వ్యవస్థను మారుస్తున్నారు. పేదలకు హక్కులు ఉండకూడదన్నదే వారి ఉద్దేశం" అని రాహుల్ దుయ్యబట్టారు.



**పంచాయతీల అధికారాలకు కత్తెర**

ఉపాధి హామీ పథకం కాన్సెప్ట్?ను చంపేస్తున్నారని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. "యూపీఏ హయాంలో మేం తెచ్చిన ఉపాధి హామీ చట్టం పేదలకు హక్కు కల్పించింది. ఎవరికైతే పని అవసరమో వారికి కచ్చితంగా పని దొరకాలి. ఈ పథకం అమలు బాధ్యత పంచాయతీ రాజ్ వ్యవస్థ చేతిలో ఉండేది. కానీ ఇప్పుడు మోదీ ప్రభుత్వం ఆ కాన్సెప్ట్?ను చంపేస్తోంది. కొత్త చట్టం ప్రకారం, పని ఎవరికి ఇవ్వాలి? నిధులు ఎవరికి ఇవ్వాలి? అనేది కేంద్రమే నిర్ణయిస్తుంది. బీజేపీ పాలిత రాష్ట్రాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. కార్మికులకు దక్కాల్సిన డబ్బును కాంట్రాక్టర్లకు, అధికారులకు మళ్లిస్తారు" అని రాహుల్ ఆరోపించారు.

**పేరు కూడా గుర్తురావడం లేదు**

కొత్త చట్టం పేరుపై రాహుల్ సెటైర్లు వేశారు. కేంద్రం తెచ్చిన 'వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అజీవికా మిషన్' పేరును పలకడానికి రాహుల్ ఇబ్బంది పడ్డారు. "ఆ చట్టం పేరు నాకు గుర్తురావడం లేదు. ఏంటది?" అని సదస్సులో ఉన్నవారిని అడిగారు. అంత క్లిష్టమైన పేరు పెట్టి, అసలు పథకాన్ని నీరుగారుస్తున్నారని ఎద్దేవా చేశారు.

**మహాత్ముడిని మర్చిపోయేలా**

ఈ సదస్సులో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ప్రసంగించారు. "ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం అంటే, మహాత్మా గాంధీ పేరును ప్రజల జ్ఞాపకాల నుంచి చెరిపేయడమే. గ్రామ స్వరాజ్ అనే భావనను దెబ్బతీయడమే వీరి లక్ష్యం. కొత్త చట్టాన్ని అమలు చేయకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. త్వరలో జరగబోయే పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతాం. దీనిపై ప్రభుత్వం అంతు చూస్తాం. గట్టిగా పోరాడతాం" అని ఖర్గే స్పష్టం చేశారు.

**మట్టితో ప్రతిజ్ఞ**

సదస్సుకు దేశం నలుమూలల నుంచి వచ్చిన ఉపాధి హామీ కార్మికులు తమ వెంట పిడికెడు మట్టిని తీసుకొచ్చారు. రాహుల్ గాంధీ, ఖర్గేల సమక్షంలో ఆ మట్టిని మొక్కల్లో వేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. తమ హక్కుల కోసం పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. కాగా కాంగ్రెస్ పార్టీ జనవరి 10 నుంచి 'ఎమ్?జీఎన్?ఆర్?జీఏ బచావో సంగ్రామ్' పేరుతో దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టింది. 45 రోజుల పాటు ఈ నిరసనలు కొనసాగుతాయి. కొత్త చట్టాన్ని రద్దు చేసి, పాత ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తోంది. పని హక్కును కాపాడాలని, పంచాయతీలకే అధికారాలు ఇవ్వాలని కోరుతోంది.

# ఆర్మీ వాహనం లోయలో పడి

## 10 మంది సైనికులు మృతి

**టీ మీడియా ,జనవరి 22 , దోడా :**
జమ్మూకశ్మీర్? దోడా జిల్లాలో ఓ ఆర్మీ వాహనం లోయలో పడి 10మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు గాయపడ్డారు. భదర్వా–చంబా అంతరాష్ట్ర రహదారిలోని ఖన్నీ టాప్? వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఆర్మీకి చెందిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం అదుపు తప్పి 200 అడుగుల లోతు ఉన్న లోయలో పడింది. ప్రమాద సమాచారం అందుకున్న ఆర్మీ సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రులకు తరలించారు. గాయపడిన వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం వీరిని ఉధంపూర్ మిలిటరీ ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. ప్రమాద సమయంలో వాహనంలో 17 మంది సైనికులు ఉన్నారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. మంచు ఎక్కువగా కురుస్తుండటంతో రోడ్డును అంచనా వేయలేకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నట్లు అధికారులు భావిస్తున్నారు.



**ప్రమాదంపై లెఫ్టినెంట్ గవర్నర్, సీఎం సంతాపం**

ప్రమాదంపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంతాపం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన సీఎం అబ్దుల్లా, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. "దోడా జిల్లాలో జరిగిన ప్రమాదంలో 10 మంది సైనికులు వీరమరణం పొందడం విచారకరం. దేశానికి వారు చేసిన సేవలను, త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాం. వీరమరణం పొందిన కుటుంసభ్యులకు నా ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఇలాంటి సమయంలో మీతో దేశమంతా మద్దతుగా నిలుస్తోంది. గాయపడిన 10 మంది సైనికులను ఎయిర్? లిఫ్ట్ చేసి ఆస్పత్రికి తరలించాం. వారిగి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించాను. వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను." అని లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం తెలిపింది.మరోవైపు ఆర్మీ ప్రమాద ఘటనపై కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్పందించారు. "ఇప్పుడే దోడ జిల్లా అధికారులతో మాట్లాడాను. భదర్వా–చంబా అంతరాష్ట్ర రహదారిలోని ఖన్నీ టాప్ వద్ద ఈ ప్రమాదంలో 10 మంది సైనికులు మరణించడం బాధాకరం. గాయపడిన మరో 10 మందిని ఉధంపూర్‌లోని కమాండ్ హాస్పిటల్?కు తరలించాం. ఆస్పత్రి ఇంఛార్జ్ మేజర్ జనరల్ డాక్టర్ సంజయ్ శర్మతో మాట్లాడాను. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందుతోంది. ప్రాణాలను అర్పించిన వీర జవాన్ల త్యాగాన్ని మాటల్లో వర్ణించలేము. అమరుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను." అని జితేంద్ర సింగ్ అన్నారు.


**కూలిన ఆర్మీ శిక్షణ విమానం**

మరోవైపు ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఆర్మీ శిక్షణ విమానం ప్రమాదానికి గురైంది. సాధారణ శిక్షణలో ఉండగా స్థానిక కేపీ కాలేజీ సమీపంలోని చెరువులో ఆర్మీ విమానం కూలిపోయింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న ఇద్దరు పైలట్లు సురక్షితంగా బయటపడ్డారని అధికారులు వెల్లడించారు.పౌరుల ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని తెలిపారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. అయితే ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఎయిర్ ఫోర్స్‌కు చెందిన శిక్షణ విమానాలు తరచూ ప్రమాదానికి గురవుతుండడానికి గల కారణాలపై దర్యాప్తు చేయాలని ఎయిర్ ఫోర్స్ కోర్టు అధికారులను ఆదేశించింది.అంతకుముందు ఈ నెలలోనే జమ్ముకశ్మీర్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు సైనికులు మరణించారు. పహారా కాసేందుకు వెళ్తున్న ఓ సైనిక వాహనం బందిపొరాలోని వులార్? వ్యూపాయింట్? వద్ద అదుపుతప్పి లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు సైనికులు మరణించగా, మరొకరికి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనా స్థలిలోనే ఇద్దరు జవాన్లు మృతి చెందగా, చికిత్స పొందుతూ మరో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు.

# ఝార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 15 మంది మావోయిస్టులు హతం
- మృతుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు

**టీ మీడియా ,జనవరి 22, ఝార్ఖండ్?:** ఝార్ఖండ్?లో సారండా అడవుల్లో భారీ ఎన్?కౌంటర్ జరిగింది. గురువారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 15 మంది మావోలు మృతి చెందారు. ఎన్?కౌంటర్?లో మావోయిస్టు సెంట్రల్? కమిటీ సభ్యుడు పతిరామ్? మాంఝీ మరణించారు. కాగా, పతిరామ్? మాంఝీపై రూ.5 కోట్లు రివార్డు ఉంది. ఇంకా ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఆపరేషన్? పూర్తి అయిన తర్వాతే వివరాలను వెల్లడిస్తామని చెప్పారు.చైబాసాలోని కిరీబురు పోలీస్?స్టేషన్? పరిధిలో సారండా అటవీ ప్రాంతంలో ఈ ఎన్?కౌంటర్ జరిగింది. సారండా అటవీ ప్రాంతంలో సీఆర్?పీఎఫ్?, భద్రతా దళాలు కలిసి మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్? చేపట్టాయి. ఆపరేషన్?లో భాగంగా భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారసపడ్డారు. ఈ క్రమంలో మావోలు కాల్పులు జరిపారు. వెంటనే ప్రతిస్పందించిన భద్రతా బలగాలు మావోలపై భీకర కాల్పులతో విరుచుకుపడ్డారు. ఈ ఘటనల్లో నక్సలైట్లకు భారీగానే నష్టం కలిగిందని పోలీసులు తెలిపారు. ఎన్?కౌంటర్?లో సీనియర్ మావోయిస్టు కమాండర్ హతమైనట్లు తెలిసింది. అతనిపై రూ.50 లక్షల రూపాయల రివార్డు ఉందని సమాచారం.గురువారం ఉదయం నుంచి భద్రతా బలగాలు, మావోల మధ్య కాల్పులు జరిగినట్లు కొల్హాన్ డీఐజీ అనురంజన్ తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని మరిన్ని వివరాలను ఆపరేషన్ పూర్తి అయిన తర్వాత వెల్లడిస్తామని చెప్పారు. దట్టమైన అడవుల్లో నక్స్?లైట్లు దాక్కుని ఉన్నారని తెలిపారు. వారిని అంతమొందించడానికి అదనపు బలగాలను కూడా మోహరించినట్లు చెప్పారు.



**సారండా ప్రాంతమే అడ్డంకి**

ఝార్ఖండ్?ను నక్స్?లైట్? రహిత రాష్ట్రంగా మార్చడానికి అతిపెద్ద అడ్డంకి ఈ సారండా అటవీ ప్రాంతమే. దీనిని ఝార్ఖండ్ నక్సల్? కమాండ్, ప్రస్తుత నిషేధిత సీపీఐ(మావోయిస్ట్) పొలిట్?బ్యూరో సభ్యుడు మిసిర్ బెసరా నాయకత్వం వహిస్తున్నాడు. అతడిపై కూడా రూ.కోటి రివార్డు ఉంది. మిసిర్ బెసరాతో పాటు సెంట్రల్ కమిటీ సభ్యులు అనల్ దా, అసీమ్ మండల్, ఝార్ఖండ్ బిహార్ స్పెషల్ ఏరియా కమిటీ సభ్యుడు సుశాంత్? సహా 60 మంది నక్సలైట్లు ఉన్నారు. వారందరూ కొల్హాన్?లో క్యాంపింగ్ చేస్తున్నారు. అదనంగా, 20 నుంచి 25 మంది నక్సలైట్ల బృందం నక్సలైట్ కమాండర్ అజయ్ మహతో కోసం పనిచేస్తోంది. వీళు పశ్చిమ సింహ్?భూమ్?లో కూడా క్యాంపింగ్ చేస్తోంది.జనవరి 3న ఛత్తీస్?గఢ్?లో రెండు వేర్వేరు ఎన్?కౌంటర్లు జరిగాయి. ఈ ఘటనలో 14 మంది మావోయిస్టులు మృతి చెందారు. సుక్మా జిల్లాలో 12 మందికి పైగా మావోయిస్టులు హతమవగా, బీజాపూర్ జిల్లాలో ఇద్దరిని పోలీసులు మట్టుబెట్టారు. ఈ ఎదురుకాల్పుల్లో కుంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు మృతి చెందారు. గత నెలలో బీజాపూర్?లో కూడా మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భారీగా ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇద్దరు జవాన్లు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో ఘటనాస్థలం నుంచి మావోయిస్టుల మృతదేహాలతో పాటు భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

**దాదాపు 256 మంది మావోలు మృతి!**

గతేడాది జనవరి నుంచి డిసెంబర్ మధ్య బస్తర్ డివిజన్‌లోని వివిధ జిల్లాల జరిగిన ఎన్‌కౌంటర్లలో దాదాపు 256 మంది మావోలు మృతి చెందినట్లు తెలుస్తోంది. దాదాపు 665 ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో ఏకే 47, ఎల్ఎంజీ, ఐఎన్ఎస్ఏఎస్?, ఎస్ఎల్ఆర్ వంటి ఆటోమెటిక్ ఆయుధాలు ఉన్నాయి. వీటితో పాటు అదనంగా 303 భర్మార్లు, బీజీఎల్? లాంచర్లు, సింగిల్? షాట్? రైఫిల్స్, కార్బైన్?లతో సహా వివిధ రకాల ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. అయితే వీటిలో కొన్నింటిని ఎన్?కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి స్వాధీనం చేసుకోగా, మరికొన్నింటిని అడవి ప్రాంతం నుంచి పునరావాసం పొందిన మావోయిస్టుల నుంచి తీసుకున్నారు.

# అరెస్టయిన ఎస్ఆర్ఓ ఖదీర్

**టీ మీడియా ,జనవరి 22 , భద్రాచలం:**
భద్రాచలం సబ్ రిజిస్ట్రార్ షేక్ ఖదీర్ ను అవినీతి నిరోధక శాఖ అధికారులు గురువారం అరెస్ట్ చేశారు. సీనియర్ అసిస్టెంట్ హోదాలో గల ఖదీర్ భద్రాచలం ఇంఛార్జి సబ్ రిజిస్ట్రార్ గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు.ఖదీర్ గతంలో బూర్గంపాడ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో పనిచేసినపుడు అనేక అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డాడు. వివిధ రిజిస్ట్రేషన్ పనులకోసం ఆఫీసుకు వచ్చే క్లయింట్ల నుంచి నేరుగా డబ్బును ఫోన్ పే ద్వారా బదిలీ చేయించుకోవడం ద్వారా అవినీతికి పాల్పడ్డాడు. ఏసీబీ అధికారులు నిరుడు జూన్ లో బూర్గంపాడు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సందర్భంలో ఖదీర్ వసూళ్ల అవినీతి కార్యకలాపాలను గుర్తించారు.అనంతర దర్యాప్తులో ఖదీర్ బ్యాంకు ఖాతాలను, స్టేట్మెంట్లను, లావాదేవీలను పరిశీలించి అతని అవినీతి కార్యకలాపాలను ధ్రువీకరించుకున్నారు. ఖదీర్ స్వయంగానేగాక, తన కింద పనిచేసే సిబ్బంది ద్వారా కూడా పనుల కోసం రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వచ్చే ప్రజల నుంచి ఫోన్ పే ద్వారా వసూళ్లు చేసి అవినీతికి పాల్పడినట్లు ఏసీబీ పరిశీలనలో తేలింది. ఈ పరిణామాల్లో ఖదీర్ ను అరెస్ట్ చేసినట్లు ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ వెల్లడించారు.



# దాచేపల్లి కృష్ణారెడ్డికి నివాళులు

**టీ మీడియా,జనవరి22, సింగరేణి (కారేపల్లి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని గాదెపాడు గ్రామానికి చెందిన బిఆరస్ నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ గాదపాడు గ్రామానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యే వెంట నివాళులర్పించిన వారిలో మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ ముత్యాల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ ఛైర్మన్ మంగీలాల్, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, గుగులోత్ సురేష్, ఎంపీటీసీ భూక్యా సోని జామ్లా, రామూర్తి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు భూక్య రంగారావు, తదితరులు నివాళులర్పించారు.

